- ఐవీఎఫ్ ఫలితాలను తెలిపే ఏఐ టూల్
- రైతు ఆత్మాహుతి యత్నం.. 10 లక్షల ఫైన్!
- వేగంగా నడిస్తే తగ్గనున్న మధుమేహ ముప్పు!
- మోదీకి కువైట్ అత్యున్నత పురస్కారం
- సోలార్ పెయింట్‌తో ఈవీలకు చార్జింగ్

లోపలి పేజీల్లో...



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



సోమవారం MONDAY 23.12.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 178 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి

సోమవారం, సూర్యోదయం: 6-42, సూర్యాస్తమయం: 5-48. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి సాయంత్రం 5-07 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి ఉదయం 9-08 వరకు, తదుపరి హస్త. వర్జ్యం: సాయంత్రం 6-39 నుంచి రాత్రి 8-29 వరకు. రాహుకాలం: ఉదయం 8-06 నుంచి ఉదయం 9-29 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-37 నుంచి పగలు 1-21 వరకు, పునః దుర్ముహూర్తం: పగలు 2-50 నుంచి పగలు 3-34 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 5-30 నుంచి మర్నాడు ఉదయం 7-18 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# 40 లక్షల మందికి రైతు భరోసా కట్!

పీఎం కిసాన్‌ను చూసి వాత.. **సాగు సంక్షేమానికి భారీ కోత**

**పెట్టుబడి సాయం పుట్టి ముంచే దిశగా నిబంధనల కత్తి నూరుతున్న సర్కార్**

కాంగ్రెస్ రైతుభరోసా హామీ ఎకరానికి **15,000**

అమలుకు ఏటా అవసరమయ్యే నిధులు **24000 కోట్లు**

బీఆర్‌ఎస్ హయాంలో రైతుబంధు లబ్ధిదారులు సీజన్‌కు **70 లక్షలు**

కాంగ్రెస్ ప్రభుత్వం కోతలు పోగా మిగిలే రైతులు **30 లక్షలు**

**సాయంరాని వాళ్లు వీళ్లే**

కుటుంబంలో ఎంతమంది రైతులు ఉన్నా సరే, ఒక్కరికి మాత్రమే పెట్టుబడి సాయం.

కనీసం రెండు వరుస సంవత్సరాలు ఆదాయపు పన్ను చెల్లించిన వారు ఒక్కరున్నా ఆ కుటుంబానికి రైతు భరోసా రాదు.

**ఈ కుటుంబాలకూ రాదు..**

ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, ఆర్కిటెక్ట్స్, ఇతర ప్రొఫెషనల్స్



- పీఎం కిసాన్ వస్తున్న వారికే రైతు భరోసా సాయం.. రాష్ట్రంలో పెట్టుబడి సాయానికీ అవే నిబంధనలు!
- మోదీ విధానాలనే ఆదర్శంగా భావిస్తున్న రేవంత్!.. అసెంబ్లీ సాక్షిగా చెప్పకనే చెప్పిన మంత్రి తుమ్మల
- కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిబంధనలను అసెంబ్లీ ముందు ఉంచడం దేనికి సంకేతం?
- ఇదే జరిగితే, కుటుంబంలో ఒక్కరికే రైతుభరోసా! .. 70 లక్షల నుంచి 30 లక్షలకు తగ్గనున్న లబ్ధిదార్లు
- ప్రభుత్వ, రిటైర్డ్ ఉద్యోగులు, ఐటీ చెల్లింపుదారులు, డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లున్నా కట్
- రైతుభరోసా లబ్ధిదారులను 56 శాతానికి తగ్గించేలా కొర్రీలకు సిద్ధమవుతున్న సర్కార్!

హైదరాబాద్, డిసెంబర్ 22(నమస్తే తెలంగాణ): దాదాపు 40 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చే అవకాశం లేదని తెలుస్తున్నది. ఇప్పటికే రైతుభరోసాపై అసెంబ్లీలో చర్చ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఈ పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పీఎం కిసాన్ పథకం నిబంధనలను వర్తింపజేస్తామంటూ పరోక్ష సంకేతాలు ఇచ్చిందని రాజకీయ, వ్యవసాయరంగ వర్గాలు భావిస్తున్నాయి. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసాకు పీఎం కిసాన్ నిబంధనలను అమలు చేస్తే అర్హులైన రైతుల సంఖ్యలో భారీగా కోత పడే ప్రమాదం ఉన్నది. గతంలో బీఆర్‌ఎస్ సర్కారు ప్రతి సీజన్‌లో సుమారు 70 లక్షల మందికి రైతుబంధు కింద పెట్టుబడి సాయం అందించింది. కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ పథకం కింద 30 లక్షల మందికి మాత్రమే పెట్టుబడి సాయం అందుతున్నది. రైతుబంధు అర్హులతో పోల్చితే, పీఎం కిసాన్ అర్హులు 40 లక్షల మంది తక్కువ. కాంగ్రెస్ సర్కారు పీఎం కిసాన్ నిబంధనలను అమలు చేస్తే ఈ 40 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయంలో కోతపడటం › 2వ పేజీలో

**పెట్టుబడి సాయం అందక అప్పులపాలు**

## మరో ఇద్దరు రైతుల ఆత్మహత్య

- పంట పెట్టుబడి కోసం అప్పు చేసిన తేజావత్ శ్రీను
- మిర్చి దిగుబడి రాక నష్టం
- 3 లక్షల దాకా అప్పుల పాలు
- వరి, పత్తి వేసి దిగుబడి రాక నష్టపోయిన భూక్యా రాజు › 2
- 8 లక్షలకు చేరిన రుణభారం
- ఉమ్మడి వరంగల్‌లో విషాదం



స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటడం కోసం మాయోపాయాలు చేసి పెట్టుబడి సాయానికి పూర్తిగా ఘోరీ కట్టే ఘోరాలు చేయబోతున్నరు. అన్నదాతల్లారా.. తస్మాత్ జాగ్రత్త! వంచనను గ్రహించి ఆందోళన చేయాల్సిన తరుణమిది! ఇప్పుడు మేల్కోకపోతే భరోసా ఉండదు.. గోసనే మిగులుతది.

సర్కార్ తీరు చూస్తుంటే అర్థంలేని కొర్రీలు, కోతలతో అరకొరగా అమలుచేసి.. రైతు భరోసా ఇచ్చేసినమని చెప్పి చేతులు దులుపుకోవాలని కుట్ర చేస్తున్నట్టు స్పష్టమవుతున్నది. కొత్తగా సంక్రాంతి తర్వాత రైతు భరోసా అనే రాగం ఎందుకు అందుకున్నరు? ఇప్పుడు వేసేది వానకాలం పైసలా? యాసంగివా? ఒక్క పంటకే ఇస్తరా? రెండింటికిస్తరా? ఈ కుట్రను గుర్తించాలి.

- రైతులకు రాసిన లేఖలో కేటీఆర్

## భరోసా ఎగవేతపై బరిగీసి కొట్లాడాలె

- పెట్టుబడి సాయం మోసంపై ఎదిరించండి
- ఆంక్షలు, కోతల ఎత్తులను చిత్తుచేయండి
- సగం మంది రైతులకు ఎగనామం పెట్టే కుట్ర చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీయండి
- ప్రతి ఎకరాకు పెట్టుబడి కోసం పట్టుబట్టండి
- కాంగ్రెస్ మోసపూరిత వైఖరిపై చర్చపెట్టాలి
- మేల్కోకపోతే గోస మాత్రమే మిగులుతది
- బహిరంగ లేఖలో రైతన్నలకు కేటీఆర్ పిలుపు

హైదరాబాద్, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ): రైతు భరోసా ఎగవేతకు సిద్ధమైన కాంగ్రెస్ సర్కార్ మోసాన్ని ఎండగట్టాలని రైతులకు బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆంక్షలు, కోతల పేరుతో రైతు భరోసాకు ఎగనామం పెట్టేందుకు కాంగ్రెస్ సర్కార్ వేస్తున్న ఎత్తులను చిత్తుచేయాలని సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని ప్రగల్భాలు పలికి అధికారంలోకి రాగానే రేవంత్‌రెడ్డి ఒక్క పంటకూ ఇస్తలేదని నిప్పులు చెరిగారు. రైతు ప్రయోజనాలకు ఘోరీ › 2వ పేజీలో

› 2 **కాళేశ్వరంపై కక్ష.. పాలమూరుకు ఉరిశిక్ష**


- ప్రాజెక్టు పూర్తి చేయకుండా అన్నదాతలకు నష్టం
- కృష్ణాలో తెలంగాణ వాటాపై నోరు విప్పకుండా పాలమూరు ప్రాంత ప్రజలకు సీఎం రేవంత్ ద్రోహం
- రుణమాఫీపై అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు: కేటీఆర్


# నేరాల అడ్డాగా హైదరాబాద్

## ఏడాదిలో 41% పెరిగిన క్రైమ్ రేట్

- నిరుడు 25,488 కేసులు.. ఈ ఏడు 35,944
- పెరిగిన దాడులు, హత్యోదంతాలు, ప్రాపర్టీ ఘటనలు
- సిటీ పోలీస్-2024 వార్షిక నివేదికలో వెల్లడి

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో ఈ ఏడాది భారీగా నేరాలు పెరిగాయి. 2023తో పోలిస్తే 2024లో 41 శాతం నేరాలు పెరిగినట్టు వార్షిక నివేదిక వెల్లడించింది. నగర పోలీస్ కమిషనరేట్‌కు సంబంధించిన 2024-వార్షిక నివేదికను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, సిటీ పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి బంజారాహిల్స్‌లోని › 11వ పేజీలో








## గురుకులంలో విద్యార్థిని మృతి

- మెట్లపై నుంచి జారిపడి మెహరీన్ కన్నుమూత
- స్టడీఅవర్ తర్వాత గదికి వెళ్తుండగా ప్రమాదం
- బూచినెల్లి మైనార్టీ గురుకులంలో ఘటన › 2

## 'దీపం' ఉన్నప్పుడే చక్కబెట్టేద్దాం!

- సర్కారులో నయా పవర్‌సెంటర్?
- ముఖ్యనేత కన్నా ఆ నేత దయ కోసమే చక్కర్లు కొడ్తున్న నేతలు
- పోస్టులు, సీట్ల కోసం పైరవీలు
- నామినేటెడ్ పదవుల కోసం ప్రత్యేక కౌంటర్? › 11

## 'ఐదెకరాల'పై అడ్డగోలు వాదన

- 'రాజధాని నడిబొడ్డున బిగ్ స్కెచ్' కథనంతో ప్రకంపనలు
- ప్రభుత్వ స్థలం ఆక్రమణపై ఉన్నతాధికారుల సీరియస్
- స్థలాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు › 11

సాగునీటిశాఖ ఇంజినీర్లపై

## సర్కారు వివక్ష!

- ఒకే వర్గానికి వంతపాడుతున్న పెద్దలు.. అయినవారికి అందలం
- 5, 6 జోన్ల మధ్య సీనియారిటీ రగడ.. హైకోర్టు తీర్పు రిజర్వ్ › 11
- ఇదే అదనుగా పదోన్నతుల కుట్ర

మధ్యమానేరు ముంపు గ్రామాల్లో

## నయా దందా

- ఇందిరమ్మ ఇండ్లకు అప్లికేషన్ల ప్రక్రియ మొదలవ్వకముందే దరఖాస్తుల స్వీకరణ
- 18 ఏండ్లు నిండినవారికి పట్టాలు, పరిహార ప్యాకేజీలూ ఇప్పిస్తామని హామీ
- దళారీ అవతారంలో కాంగ్రెస్ నాయకులు
- నేరుగా పంచాయతీ ఆఫీసులోనే దుకాణం
- కార్యదర్శి లేకుండానే దరఖాస్తుల స్వీకరణ
- సిరిసిల్ల జిల్లా కొదురుపాకలో నిర్వాకం › 2



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు పట్టా, పరిహార ప్యాకేజీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## పోలీసులను టచ్ చేస్తే వదలం

- బౌన్సర్ల చర్యలకు వీఐపీలదే బాధ్యత
- రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు › 11
- హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ హెచ్చరిక

## అల్లు అర్జున్ ఇంటిపై కాంగ్రెస్ దాడి

- పూల కుండీలు ధ్వంసం, సిబ్బందిపై దౌర్జన్యం
- జేఏసీ ముసుగులో యూత్ కాంగ్రెస్ అరాచకం
- నిందితుల్ని అరెస్ట్ చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు
- ముఖ్య నేతలతో నిందితులున్న ఫొటోలు వైరల్
- అభిమానులు సంయమనం పాటించాల్సిన సమయమిది: అల్లు అరవింద్ › 12


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb FRESH CHICKEN Vencobb No.1 Tastiest Chicken

సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

| 12 గుడ్ల రిటైల్ ధర | ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో | డ్రస్డ్ స్కిన్‌తో కిలో |
| --- | --- | --- |
| ₹ 82 | 91 | 164 |
| | రిటైల్ లైవ్ బర్డ్ కిలో | స్కిన్‌లెస్ కిలో |
| | 113 | 186 |

Conditions Apply.

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది


# దివాలా 'గ్యారెంటీ'!

- హిమాచల్ బాటలో కర్ణాటక!.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో హామీల గుదిబండ
- ఎడాపెడా కాంగ్రెస్ సర్కారు అప్పులు .. 2 నెలల్లో 347% పెరిగిన రుణాలు
- ఈ ఏడాది లక్ష కోట్లకు పైగా అప్పు .. అదే దిశగా తెలంగాణ అడుగులు › 7

**ఆర్థిక పరిస్థితి బాగోలేదు**

అందుకే రైతు భరోసా ఇవ్వలేదు

మంత్రి పొన్నం వ్యాఖ్యలు › 2